



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
సోమవారం 16 జూన్ 2025 పేజీలు 8

# అంగరంగ వైభవంగా ఏఎంసీ డైరెక్టర్‌గా కొర్రా అప్పన్న ప్రమాణ స్వీకారం

- ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో వెళ్లిన తెలుగు తమ్ముళ్లు
- ర్యాలీలో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్

వివరాలు 2లో







# రైతుల సంక్షేమమే ధ్యేయం



ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

కృష్ణా తూర్పు డెల్టా కాలువలకు నీరు విడుదల



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 15, మేజర్ న్యూస్ :** రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.

మిగతా 2లో...

వివరాలు 7లో

## సరళ యోగా.. సంపూర్ణ ఆరోగ్యానికి సరైన మార్గం

ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగం కావాలి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





## కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు

- పాత ఎడ్లంక పుష్కర్ ఘాట్ వద్ద నదిలో పట్ట పగలే అక్రమ ఇసుక తవ్వకాలు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

2



## ప్రతి బిడ్డకూ తల్లికి వందనం

# హర్షణీయం

కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే తొలి ప్రాధాన్యం

ఎన్నికల హామీలన్నీ అమలు చేసి చూపిస్తున్నాం

రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా అడుగులు

వైసీపీ రాక్షసుల్ని రాష్ట్రం నుండి తరిమికొట్టినప్పుడే రాష్ట్ర అభివృద్ధి : మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తల్లికి వందనం' ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లి కళ్లల్లో ఆనందం చూస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో 67.30 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం కింద వారి తల్లుల ఖాతాలకు రూ.13వేలు చొప్పున నగదు జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని కష్టాలున్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని, అందుకు నిదర్శనమే తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి బిడ్డకీ రూ.15 వేల చొప్పున నిధులు జమ చేయడమన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి ఎంత మంది పిల్లలుంటే అంతమందికి రూ.15వేలు ఇస్తామన్న హామీ మేరకు పథకం అమలు చేశామన్నారు. గతంలో జగన్ రెడ్డి ఎన్నికల్లో

మిగతా 2లో

## ప్రతి బిడ్డకూ తల్లికి వందనం

# హర్షణీయం

(మొదటిపేజీ తరువాయి)

ఓట్లు వేయించుకుని గెలిచాక కోతలు పెట్టి దగా చేశాడని విమర్శించారు. అందరికీ ఇస్తానన్న హామీకి తూట్లు పొడిచి ఒక్కరికే అని నాలుక మడతవేశారన్నారు. కానీ నేడు దాదాపు 67 లక్షల మందికి తల్లికి వందనం పథకాన్ని తాము అమలు చేశామన్నారు. స్కూళ్లను మోడల్ స్కూళ్లుగా మార్చి విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు ఉండేలా నియామకాలకు శ్రీకారం చుట్టామన్నారు. తాజాగా పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన ఫలితాలు ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా మార్చాలని ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఫలితాలు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకంలో అత్యధిక లబ్ధిదారులు బడుగు బలహీన వర్గాల వారే కావడం సంతోషకరమన్నారు. నలుగురు కంటే పిల్లలున్న వారు దాదాపు 27 వేల మంది ఉంటే వారందరికీ తల్లికి వందనం పథకం అమలైందన్నారు. ఒకే కుటుంబంలో 12 మంది పిల్లలుంటే వారికి దాదాపు లక్షన్నరకు పైగా నగదు జమ అయిందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గతంలో రూ.200లు ఉన్న పెన్షన్ ను రూ.2000 చేసిన ఘనత కూడా తమదే అన్నారు. ఆ తర్వాత వచ్చిన జగన్ రెడ్డి రూ.3000 చేస్తానని మాట ఇచ్చి విడతల వారీగా, వాయిదాల వారీగా అంటూ ప్రజల్ని దగా చేశాడని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు రూ.4000 పెన్షన్ అమలు చేశామని,దాదాపు 65 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఎన్నికల హామీ మేరకు కోటి మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామన్నారు.త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించనున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని కూడా ఆగస్టు నుండి అమలు చేస్తున్నామన్నారు. పారదర్శకమైన పాలన చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని, కులాలు, మతాల పేరుతో రాజకీయం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల పాపాలు బయటకు వస్తుండడంతో నానా యాగీ చేస్తున్నారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మద్యంలో వేల కోట్ల కుంభకోణం చేశారని, భూ కుంభకోణాలకు పాల్పడ్డారన్నారు. విచారణ చేస్తున్న అధికారుల్ని, పోలీసుల్ని బెదిరించి ఏం చేయాలనుకుంటున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.మహిళల పట్ల జగన్ రెడ్డి, వారి రౌడీ మూకలు అనుసరిస్తున్న విధానాలే వారి మనస్తత్వానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని మహిళల్ని జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడమే కాకుండా ఆందోళన చేసిన వారిపై రాళ్ల దాడికి పాల్పడ్డారన్నారు. ఇలాంటి రాబందుల్ని రాష్ట్రం నుండి తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రతి పౌరుడూ తీసుకోవాలన్నారు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదని, రాష్ట్రం కోసం ప్రజల కోసం కష్టబడే వారికి ప్రజలు అండగా నిలవాలని కోరుకుంటున్నానని కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తెలుగు రైతు విభాగం జిల్లా అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచే దుర్గా ప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, టీడీపీ నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కృష్ణానది పరివాహ ప్రాంతాలలో ఇసుక, బుసక తవ్వకాలు చేపట్టకూడదని కృష్ణాజిల్లా కలెక్టర్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఎన్ని హెచ్చరికలు చేసినప్పటికీ అక్రమ ఇసుక తవ్వకాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని పాత ఎడ్లంక పుష్కర్ ఘాట్ వద్ద నదిలో పట్ట పగలే అక్రమంగా జెసిబితో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. అదేమని ప్రశ్నించిన గ్రామస్తులకు మాకు అనుమతులు ఉన్నాయి. ఎంపియూపి స్కూల్ లెవలింగ్ కోసం తోలుతున్నాము అని చెప్పి ఇతరులకు అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పాత ఎడ్లంక నదిలో జెసిబి సాయంతో ఇసుక తవ్వి ట్రాక్టర్లలోకి లోడ్ చేసి అవనిగడ్డ మండలంలో ఇతరులకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. ఓ పక్క కృష్ణా నది కోతకు గురవుతూ గ్రామం కనుమరుగవుతుందని స్థానికులు భయాందోళనలు చెందుతుంటే అది పట్టించుకోని అధికార పార్టీ నేతలు గ్రామాన్ని మరింత భ్రష్టు పట్టించడానికి కృష్ణా నదిలో ఇసుక తోలకాలు జరిపిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అక్టోబర్ 15 వరకు నదిలో ఎటువంటి ఇసుక అక్రమ తవ్వకాలు జరపవద్దని ఇసుక తరలింపును అడ్డుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. వరదల సమయంలో కోతకు గురవుతున్న ఎడ్లంక గ్రామానికి ఇసుక తవ్వకాలు మరింత ప్రమాదానికి గురి చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా ఏఎంసీ డైరెక్టర్‌గా కొర్రా అప్పన్న ప్రమాణ స్వీకారం

- ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో వెళ్లిన తెలుగు తమ్ముళ్లు - ర్యాలీలో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ కొర్రా అప్పన్న ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి తూర్పు నియోజకవర్గం కృష్ణలంక 21వ డివిజన్ నుంచి తెలుగు తమ్ముళ్లు భారీ బైక్ ర్యాలీతో బయలు దేరి వెళ్లారు. ఈ బైక్ ర్యాలీలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. తొలుత డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కొర్రా అప్పన్నను బొప్పన భవ కుమార్, గద్దె క్రాంతి కుమార్, గొర్రిపర్తి నామేశ్వరరావులు శాలువా కప్పి, వెంకటేశ్వర బొమ్మ ఇచ్చి సత్కరించారు. తెలుగు తమ్ముళ్లు, అశేషంగా హాజరైన ప్రజలు, రైతుల మధ్యన కొర్రా అప్పన్న గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పదవికి వన్నె తీసుకు వచ్చేలా అహర్నిశలు శ్రమిస్తానని, రైతుల అందరికి మెరుగైన సేవలు అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తనకు ఈ పదవి దక్కడం తన అదృష్టమని, మంత్రి లోకేష్‌కు ఎంపీ కేశినేని చిన్నికి, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, గొరిపర్తి నామేశ్వరరావుకు, జిల్లా నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గొల్లపూడి మార్కెట్ కమిటీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని కొర్రా అప్పన్న పేర్కొన్నారు. టీడీపీలో 2013 నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న ఆయన 2014లో కృష్ణలంకలోని ఆరు డివిజన్లను వైసీపీ కైవసం చేసుకోగా 21వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ స్వర్గీయ గొరిపర్తి నర్సింహారావు ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా డివిజన్ టీడీపీ నాయకులు వేములపల్లి రంగారావు, కేశనం భావన్నారాయణ, మోటేపల్లి చిన్నా, పలిశెట్టి అన్నారావు హర్షం వ్యక్తం చేశారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం





(మొదటిపేజీ తరువాయి)

కృష్ణా తూర్పు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఆదివారం కృష్ణా తూర్పు డెల్టా కాలువలకు నీటిని విడుదల చేసే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్‌లు, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం కృష్ణా తూర్పు డెల్టాకు నీటిని విడుదల చేశారు. రైవస్ కాలువకు 700, బందరు కాలువకు 300 మొత్తంగా 1000 క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజీ నుండి విడుదల చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కృష్ణా డెల్టాను కాపాడుకుంటూ సరైన సమయంలో, సకాలంలో నీటిని విడుదల చేయటం నిరంతరం జరుగుతుందన్నారు. గతంలో నీరు విడుదల చేయాలని అనేక పోరాటాలు చేసేవారన్నారు. పోరాటాలు చేస్తేనే గాని నీటిని విడుదల చేసే పరిస్థితి నుండి షెడ్యూల్ ప్రకారం విడుదల చేసే పరిస్థితికి వచ్చామన్నారు. జూన్ 15న డెల్టాకు నీటి విడుదల వల్ల 7 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు కు సాగునీరంది రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులకు సకాలంలో సాగునీరు అందక కృష్ణ డెల్టా ఎండిపోయే పరిస్థితి గత ప్రభుత్వ కాలంలో ఉండేదన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడంతో పాటు ఎరువులు విత్తనాలు సకాలంలో అందించి పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, అన్ని రకాలుగా రైతులను ఆదుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వ కాలంలో ధాన్యం సేకరణ అస్తవ్యస్తంగా ఉండి సకాలంలో రైతులకు డబ్బులు అందక మిల్లర్ల దోపిడీకి రైతులు గురయ్యే పరిస్థితి ఉండేది అన్నారు. పక్కా ప్రణాళికతో బాధ్యతాయుతంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ధాన్యం సేకరణ జరిపి సకాలంలో రైతు ఖాతాలకు జమ చేస్తూ ఆదుకుంటున్నామన్నారు. భవిష్యత్తులోనూ షెడ్యూల్ ప్రకారం నీటిని విడుదల చేసి కృష్ణా డెల్టా రైతులకు అండగా ఉంటామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖరీఫ్, రబీ పంటలకు సకాలంలో సాగునీరు అందించక అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఈనెల 10వ తేదీనే నీటిని విడుదల చేయాలని నీటిపారుదల సలహా మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ పంట సాగుకు రైతులు సిద్ధంగా లేకపోవడంతో నేడు విడుదల చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కాలువలలో గుర్రపు డెక్క, తూటుకాడ తొలగించకపోవడం వల్ల గండ్లు పడి బుడమేరుకు వరద వచ్చిందన్నారు. రైతులకు సకాలంలో నీరందించి వారి సంక్షేమానికి చేస్తున్నామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్



మాట్లాడుతూ కృష్ణా డెల్టాలో చివరి నియోజకవర్గం అవనిగడ్డ అని, కొద్దిపాటి వర్షానికే పంటలు ముంపుకు గురయ్యే పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేదన్నారు. పోరాటం చేస్తే తప్ప నీరు విడుదల సాధ్యపడేది కాదని, ఆ పరిస్థితి నుండి ముందుగానే ఖరీఫ్ పంటకు సాగునీరు అందించే పరిస్థితికి వచ్చామన్నారు. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో జల వనరుల శాఖకు నిధులను విడుదల చేయక కాలువలలో తూటు కాడ, గుర్రపు డెక్కతో నిండి కొద్దిపాటి వర్షానికి పంట పొలాలు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయేవారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ కాలంలో కాలువలకు మరమ్మతులు చేపట్టి రైతులకు సకాలంలో సాగునీరు అందించిన ఘనత తమదే అని శాసనసభ్యులు అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ మాట్లాడుతూ కృష్ణా తూర్పు డెల్టాకు సాగునీరు అందించడంతో రైతులు సకాలంలో పంటలను వేసి తుఫానుల నుండి రక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వర రావు, వైస్ ఛైర్మన్ వల్లూరిపల్లి గణేశ్, జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కె.నరసింహ మూర్తి, చీఫ్ ఇంజనీర్ పి.రాంబాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ లు రావెళ్ళ రవికిరణ్, బి. ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కె.నరసింహ మూర్తి, చీఫ్ ఇంజనీర్ పి.రాంబాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ లు రావెళ్ళ రవికిరణ్, బి. ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాటలకు చేతలకు పొంతన లేని ఏడాది పాలన...



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలో వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ పాలనలో గత ప్రభుత్వం విధానాలనే కొనసాగిస్తూ, ప్రజలపై భారాలు మోపడానికి మాత్రం కొత్తదారులు వెతుకుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు ఆరోపించారు.ఆదివారం కామ్రేడ్ మధుసూదన్ రావు శ్రామిక భవన్ టౌన్ హాల్ వెనుక బుట్టాయిపేట ప్రాంగణంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన జిల్లా అభివృద్ధిపై పాత్రికేయులతో మాట్లాడారు. దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన పుస్తకాన్ని ఆవిష్కరించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం నత్త నడక సాగిస్తూ ఒకటి రెండు హామీలు అమలు చేసి మిగతావి గాలికి వదిలేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ఏమో నిధులు లేవు పెట్టుబడిదారులకు పారిశ్రామిక వాడల పేరుతో భూములు దోచిపెట్టడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి కొత్త స్కీములు అమలు చేస్తారన్నారు. గత 15 సంవత్సరాలుగా కార్మికుల కనీస వేతనాల పెంపుపై దృష్టి సారించని ప్రభుత్వం, అదే కార్మికుల పని గంటల్ని 8 నుంచి 10 గంటలకు పెంచుకునే విధంగా కార్పొరేట్ కంపెనీలకు హక్కులు కల్పిస్తూ చట్టాలు చేయటం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రత్యేకించి కృష్ణ జిల్లా అభివృద్ధిపై దృష్టి సారిస్తే జిల్లా కేంద్రంగా ఉన్న మచిలీపట్నం పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. 30 నెలల్లో పోర్ట్ నిర్మాణం పూర్తి చేసి 5000 ఎకరాలలో భూములు సేకరించి పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు. ఆచరణలో చూస్తే పోర్టు నిర్మాణం నిదానంగా జరగడమే గాక పోర్టు ఆధారిత పరిశ్రమలు జాడ కూడా లేదన్నారు. బందరు రూరల్ ప్రాంతాల్లో రెండు వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్న భారత్ సాల్ట్ పరిశ్రమ మూతపడింది. కొత్త పరిశ్రమల సంగతి పక్కన పెడితే,ఉన్న పరిశ్రమలు మూత పడకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జువెలరీ పార్క్ ను విస్తరించి శిక్షణ సంస్థ ఏర్పాటు చేసి నైపుణ్యాలను మెరుగుపరుస్తామన్న హామీ నెరవేరలేదు. పెడన కలంకారి పరిశ్రమను ఆదుకునేందుకు తీసుకువస్తానన్న చేనేత క్లస్టర్ జాడలేదు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల కల్పన నేటి వరకు జరగలేదు. కీలకమైన సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్ ఇంకా ప్రారంభించలేదు. గుడివాడలో ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానన్న హామీలు అలానే ఉన్నాయి. కృష్ణ డెల్టా కు సంబంధించి పంట కాలువలు మేజర్ డ్రైన్ ల అభివృద్ధి పనులు గత ప్రభుత్వ హయాంలో లా కాకుండా వేసవిలోనే మొదలుపెట్టి పూర్తి చేస్తామని ఆర్భాటం చేసి చివరకు వర్షాలు ప్రారంభమయ్యాక పనులు మొదలుపెట్టి చేతులు దులుపుకున్నారు. కృష్ణా నదిపై ప్రకాశం బ్యారేజీ దిగువన చోడవరం, బండి కోళ్లంక వద్ద ద్యాములు కడతామన్న హామీ మిగిలే ఉంది. సముద్రతీర గ్రామాల్లో ఉప్పునీరు ఎగదన్ని,ఉదాహరణకు కోడూరు మండలంలో వేలాదికరాల పంట భూములు పాడైపోవడానికి కారణంగా ఉన్న అవుట్ ఫాల్ స్లోయిస్ గేట్లు బాగు చేస్తామన్న హామీ నెరవేరలేదు. ఆక్వా జోన్లో రొయ్యల పెంపకం రైతులకు గత ప్రభుత్వ రద్దు చేసిన విద్యుత్ రాయితీని పునరుద్ధరిస్తామన్న హామీ నెరవేర్చలేదు. సుమారు 4000 మంది రైతులు ఈ రాయితీ కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల కనివిని ఎరుగని రీతిలో వచ్చిన బుడమేరు, కృష్ణా నది వరదల సందర్భంగా నాయకులు చెప్పిన మాటలు నేటికీ కార్యరూపం దాల్చలేదు. బుడమేరు ఆక్రమణలు తొలగించి నీటిపారుదల సామర్థ్యాన్ని పెంచడం, సముద్రం వరకు కృష్ణ కర కట్టలను బలపరుస్తామన్న హామీ అలాగే ఉంది. మచిలీపట్నం రేపల్లె రైలు మార్గం నిర్మాణం కాగితాల మీదే ఉంది.ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక మందిరాన్ని నిర్మించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామన్న మాటలు అలాగే ఉన్నాయి. నాగాయలంక మండలం ఎదురుమొండి దీవులకు వంతు స్థానంలో వంతెన నిర్మాణం, గుడివాడ పట్టణంలో వేగంగా ప్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తి చేయడం తదితర అభివృద్ధి కార్యక్రమాల అందుబాటు కోసం ప్రజలు ఎదురుచూస్తూనే ఉన్నారు.జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సంబంధించి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని సిపిఎం కృష్ణ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.లేకుంటే రానున్న రోజుల్లో పై సమస్యలు పరిష్కారం కోసం ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు, సిపిఎం మచిలీపట్నం కార్యదర్శి బూర సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## నాదెండ్లకు ఆహ్వాన పత్రిక అందించిన బండి రామకృష్ణ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను తెనాలి వారి నివాసంలో కలిశారు. ఈనెల 18వ తేదీన జరగబోవు పదవి బాధ్యత స్వీకరణ మహోత్సవానికి ఆహ్వాన పత్రిక అందించిన జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అనంతరం నాదెండ్ల మనోహర్ బండి రామకృష్ణను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రైతులకు సేవ చేసే అవకాశాన్ని జేనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రివ పవన్ కళ్యాణ్ కల్పించారని అన్నారు.కూటమి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రైతుల అభివృద్ధికి కృషి చేయాలని తన వంతు సహకారం అందిస్తానని మనోహర్ అన్నారు.బండి రామకృష్ణ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తనపై నమ్మకంతో అన్నదాతకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వ సహకారంతో రైతుల సంక్షేమం కొరకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు మైఖేల్ పాల్గొన్నారు

## కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యం



**నందిగామ, జూన్ 15, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కమ్మ కళ్యాణ మండపంలో కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమ్మ సంఘం పాలక సభ్యులు, కూటమి నేతలతో కలిసిపీపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, పాలేటి సతీష్, ఉప్పుటూరి వాసుదేవరావు కొందూరు వెంకటరమణ పాల్గొన్నారు.

## శ్రీకాకుళం కృష్ణానదిలో యువకుడు గల్లంతు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** స్నానం చేయడానికి కృష్ణానదిలో దిగిన యువకుడు గల్లంతైన సంఘటన ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన ఆత్కూరి ధర్మరాజు కుమారుడు ఫణి కుమార్ (25) గ్రామంలోని కృష్ణానదిలో స్నానం చేయడానికి వెళ్లాడు. కొద్దిసేపటికి కనపడకపోయే సరికి కృష్ణానదిలో గల్లంతైనట్లు గుర్తించడంతో కుటుంబ సభ్యులు నదిలో వెతుకులాడారు. యువకుడు గల్లంతై చాలా సమయం కావడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పోతార్లంక వీర వెంకటరావు మాస్టర్ ఇక లేరు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల లోని పోతార్లంక వీర వెంకట్రావు మాస్టర్ లేరని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పోతార్లంక గురునాథం, నాగరత్నం దంపతులకు జేష్ఠ కుమారుడుగా జన్మించారు. ఉన్నత చదువులు చదువుకొని సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఉద్యోగం సంపాదించారు. మొదటిగా వీరవాసరం స్కూల్లో జాయిన్ అయ్యారు. ఆకివీడు, కంచికచర్ల, ఘంటసాల, ఏకనూరు, ఏటిమొగ, ఎదురు మొండి, నాగాయి తిప్ప, మంగళాపురం, స్కూల్లో పనిచేసి ఎంతో మంది విద్యార్థి, విద్యార్థులను తీర్చిదిద్దారు. 1991, 1992వ సం"లో మంగళాపురం హైస్కూల్లో పదవి విరమణ చేసి సొంత గ్రామమైన ఘంటసాల లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ట్యూషన్ మాస్టర్గా 3 తరాల పిల్లలకు విద్యను అందించి రామాలయం పెద్దగా అందరికీ సలహాలు సూచనలు చేస్తూ రామాలయం పునర్నించి రాములవారికి సేవ చేస్తూ మా అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన మాస్టర్ తెల్లవారుజామున దూరం అవ్వటం ఎంతో బాధాకరమని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. దైవ సన్నిధికి చేరిన మాస్టర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు వేడుకొన్నారు. ఆయన పార్థివ దేహాన్ని ఘంటసాల డిసి చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్ తదితర రాజకీయ నాయకులు సందర్శించి నివాళులర్పించారు.



## ఈ జనరేటర్కు అధికారి ఎవరు?

**పెనుగంచిప్రోలు, జూన్ 15,మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో కరెంటు లోపం ఏర్పడినప్పుడు జనరేటర్ను ఉపయోగిస్తారు.అసలు ఆ జనరేటర్ పర్మినెంట్ ఉద్యోగి ఎవరు పర్మినెంట్ ఉద్యోగి అక్కడ పనిచేయకుండా తాత్కాలిక ఉద్యోగుల చేత పనిచేయడం ఏమిటి? అసలు జనరేటర్ ఎన్ని గంటలు పనిచేస్తుంది ది ఎంతెంత సమయం పడుతుంది దానికి ఆయిల్ ఎంత పడుతుంది? లావాదేవీలు ఎవరు చూస్తున్నారు దీనిపై ఆలయ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. అదేమని ప్రశ్నిస్తే కొంతమంది పైన చర్యలు తప్పవు అని బెదిరిస్తున్న ఆలయ అధికారులు.ఆ శాఖకు సంబంధం లేని పనులు కూడా తామే నిర్వహిస్తామని బెదిరిస్తున్నట్లు సమాచారము.. కనీసం అర్చకులు, పెద్దలు అని కూడా లేకుండా ఓ అధికారి ఏక వచనంగా మాట్లాడుతున్నట్లు సమాచారం. దీనిపైనే గత రెండు రోజుల క్రితం అత్యవసర సమావేశమై ఉద్యోగుల సంఘంగా ఏర్పడుతున్నట్లు సమాచారం.

## గన్నవరం చేరుకున్న కేంద్ర మంత్రి పీయుష్ గోయల్



**గన్నవరం, జూన్ 15, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన కేంద్ర వాణిజ్యం పరిశ్రమల శాఖమంత్రి పీయుష్ గోయల్‌కు ఆదివారం ఉదయం గన్నవరం విమానాశ్రయంలో గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి జి.బాలసుబ్రమణ్యం పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ఉండవల్లిలోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యేందుకు వారి నివాసానికి బయలుదేరి వెళ్లారు.

## తాడిగడపలో ఉచిత వైద్యశిబిరం



**పెనమలూరు మేజర్ న్యూస్ :** పర్ణశాల ప్రార్థనా మందిరము (ఘంటసాల) వారి ఆధ్వర్యంలో పెనమలూరు నియోజకవర్గం తాడిగడప గ్రామంలోని కర్మేలు ప్రార్థనామందిరం ఆవరణలో జరిగిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మచిలీపట్నంకు చెందిన వైద్యులు డాక్టర్ శశాంక్ బీపీ, షుగర్, జలుబు, దగ్గు, ఆస్తమా, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు జరిపారు. సుమారు 102 మంది రోగులకు పర్ణశాల ప్రార్థనా మందిరము ఆధ్వర్యంలో రూ.25 వేల విలువైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రార్థనా మందిరానికి సంబంధించిన విశ్వాసులు రోగులకు తమ సహాయ సహకారాలు అందించారు. అనారోగ్యవంతులు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తోటివారికి సాయం అందించాలని ఏసు క్రీస్తు చెప్పిన మాటలను బట్టి ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పివిన్. రాజు, ఎం.ఎస్.ఆర్.కే, వెంకటరత్నం, కిరణ్, సుకన్య, బిందు, చక్రధర్, ప్రదీప్, నిఖిల్, సతీష్, సుబ్రహ్మణ్యం, సురేష్, తరుణ్, కిరణ్, సన్నీ, అఖిలేష్, అవినాష్, జ్యోతి బాబు, సంఘ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**విజయవాడ, జూన్ 15, మేజర్ న్యూస్ :** ఈ నెల 16వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# ఘనంగా తంగిరాల ప్రభాకరరావు విగ్రహావిష్కరణ







## పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ

## నిప్పులాంటి మనిషిలా బతికిన వ్యక్తి తంగిరాల ప్రభాకర్ రావు... నెట్టెం రఘురాం

## ప్రజల హృదయాలలో తంగిరాలకు ప్రత్యేక స్థానం... దేవినేని ఉమ

## తన ఆరోగ్యం కంటే ప్రజా శ్రేయస్సు కోరుకున్న వ్యక్తి తంగిరాల... శ్రీరామ్ రాజగోపాల్

## తండ్రికి తగ్గ తనయురాలుగా నిలుస్తా... తంగిరాల సౌమ్య

**నందిగామ, జూన్ 15, మేజర్ న్యూస్:** నిప్పులాంటి మనిషిలా బతికి నేటికీ ప్రజల మధ్యలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు అని ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షులు,కేడీసీసీ ఉమ్మడి కృష్ణా జిల్లా చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు మాజీ శాసనసభ్యులు దివంగత నేత స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు 11 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె స్థానిక శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాలకు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్(తాతయ్య),మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ల తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ముందుగా నందిగామ మధిర రోడ్డులో గల ఆయన ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం స్థానిక శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య నివాసం నుండి నియోజకవర్గస్థాయిలో వచ్చిన నాయకులు కార్యకర్తలు మహిళలతో కలిసి భారీ ర్యాలీగా గాంధీ సెంటర్ మీదుగా లక్ష్మీ ప్రసన్న సెంటర్ కు చేరుకొని దివంగత స్వర్గీయ తంగిరాల



ప్రభాకర్ రావు కాంస్య విగ్రహాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో కమిట్మెంట్ కలిగిన వ్యక్తిగా ప్రభాకర్ రావు నిలిచారని అన్నారు స్వర్గీయ దేవినేని వెంకటరమణకు అండదండగా నిలిచి ఒకచోట ఓడిన మరోచోట గెలిచి ప్రజానాయకుడు గా నిలిచారని రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రెండోసారి ప్రమాణ స్వీకారం చేయకుండానే అనారోగ్యకరంతో మరణించడం నియోజకవర్గ ప్రజల దురదృష్టకరమని అన్నారు ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు ప్రతిపక్షంలో సైతం నియోజకవర్గానికి నిధులు రాబట్టలో ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా అసెంబ్లీలో తన వాడి వినిపించేవారని తెలియజేశారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అంచలంచలుగా ఎదుగుతూ శాసనసభ్యులుగా ప్రజా నాయకుడిగా నిలిచారని కొనియాడారు అనంతరం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ వస్తున్నారని ఇటీవల విడుదలైన తల్లికి వందనం తో ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు గత ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది ఉన్నా ఒక్కరికే అందించారని కానీ చంద్రబాబు నాయుడు ఒకే కుటుంబంలో ఆరుగురు తల్లికి వందనం నిధులు అందించారని గర్వంగా తెలియజేశారు కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని ఆ దిశగానే ప్రభుత్వం పాలన జరుగుతుందని పేర్కొన్నారు త్వరలో అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం వేసున్నట్లు తెలియజేశారు తన తండ్రి ఆశయ సాధన కొరకు ప్రజా జీవితంలో ఎన్నో పోరాటాలు నిర్వహించాలని ప్రజా శ్రేయస్సు కొరకు తన జీవితం కొనసాగుతుందని తంగిరాల సౌమ్య అన్నారు ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేసిన ప్రతి ఒక్కరికి ఆమె పేరుపేరునా అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల బోస్,గుడివాడ నియోజకవర్గ పరిశీలకురాలు యలగాల నూకానమ్మ, నాగార్జునసాగర్ పిసి చైర్మన్ కోటా వీరబాబు,భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకటేశ్వరరావు (బాబు),పలు హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ ఊర్వేళమ్మ అమ్మవారి ఆశీస్సులు సకలజనులపై ఉండాలి



### జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్

**నాగాయలంక, మేజర్ న్యూస్ :** నాగాయ లంక మండలం భావ దేవరపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఊర్వేళమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో ముఖ్య అతిథిగా కుటుంబ సమేతంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండల రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త భోగాది విశ్వేశ్వరరావు ఘన స్వాగతం పలికి తొలుత గ్రామంలోని పోతురాజు స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి అనంతరం ఊర్వేళమ్మ అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి కండువాలతో సత్కరించారు. అనంతరం మండలి రాజేష్ దంపతులు సతీసమేతంగా అమ్మవారికి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికిపాటి శివశంకర్, గుడివాడ నియోజకవర్గ నాయకులు సందు పవన్, కైకలూరు నియోజకవర్గ నాయకులు నల్లగోపులు చలపతి, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు సింహాద్రి పవన్(ఎస్పీ), కమ్మిలి భార్గవ్, మండలి నరేష్, సోడిశెట్టి రాధా, కుంట గోపీనాథ్, దాసరి బాలాజీ, తమ్మిశెట్టి విజయ్, భీమన వెంకట్, ఎలిశెట్టి రామకృష్ణ, పసుపులేటి శివ బాబు, అల్లం శెట్టి అజయ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పులాంటి మనిషి తంగిరాల ప్రభాకర రావు

### తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు





**నందిగామ, జూన్ 15, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దివంగత నేత స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు 11వ వర్ధంతి పురస్కరించుకొని ముందుగా మధిర రోడ్డు తంగిరాల ప్రభాకర్ ఘాట్ వద్ద అనంతరం పట్టణం రైతు పేట సెంటర్లో ప్రభాకర్ రావు విగ్రహావిష్కరణ ను పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాత య్య), ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నియోజకవర్గ పరిశీల కులు బచ్చుల బోసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ, నందిగామ ప్రాంతానికి దేవినేని వెంకటరమణ, తంగిరాల ప్రభాకర రావు రెండు కళ్ళు లాంటివారని, అనునిత్యం ప్రజాసేవ కోసం పనిచేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. పార్టీని అడ్డం పెట్టుకొని పదవుల అనుభవించి ఎంతోమంది వెన్నుపోటు పొడిచి వెళ్లినా, పార్టీ వీడకుండా నిబద్ధతతో ఉన్న నిప్పులాంటి మనిషి ప్రభాకర్ రావు అన్నారు. ప్రభాకర రావు సేవలకు గుర్తుగా తంగి రాల సౌమ్యను మంచి మెజార్టీతో గెలిపిస్తే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విప్‌తో గౌరవించారన్నారు. పిల్లలను చదివించమని తన జేబులో డబ్బులు తీసి ఇచ్చే మంచి మనిషి తంగిరాల ప్రభాకర రావు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేయడంలో రమణ, ప్రభాకర రావు చూపిన మార్గం మనందరికీ మార్గదర్శకమన్నారు.



తరాలకు వారధులై.. భవిష్యత్తుకు నిర్మాతలై..

# వృద్ధుల అనుభవం వెలకట్టలేని అమూల్య సంపద





**వారికి ఆత్మీయతను పంచి గౌరవంగా జీవించేలా ఊతమిద్దాం**

**వయోవృద్ధుల హక్కుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నాం**

**జిల్లాలో వినూత్నంగా టైమ్ బ్యాంక్ విధానం అమలుకు చర్యలు**

**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి సీనియర్ సిటిజన్స్ తోడ్పాటునందించాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 15, మేజర్ న్యూస్ :** తరాలకు వారధులుగా.. భవిష్యత్తుకు నిర్మాతలుగా ఉన్న వయోవృద్ధులకు ఆత్మీయతను పంచి సమాజంలో గౌరవంగా జీవించేలా ప్రతిఒక్కరూ సహానుభూతితో వ్యవహరించాలని, నైతిక విలువల పరంపర కొనసాగేలా చూడాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినం సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని మాట్లాడారు. వయోవృద్ధుల హక్కుల పరిరక్షణకు డివిజనల్, జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతోందని.. ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కృషిచేస్తున్నామన్నారు. వృద్ధుల అనుభవం వెలకట్టలేని అమూల్య సంపద అని.. వారిని మనం ఇప్పుడు ఎలా చూస్తామో భవిష్యత్తులో మన పిల్లలు మనల్ని అలానే చూస్తారన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. వృద్ధులు ఆరోగ్యంగా, సుసంపన్నంగా, ఆనందంగా ఉన్నప్పుడే స్వర్ణాంధ్ర సాకారమవుతుందన్నారు. స్విట్జర్లాండ్ తరహాలో వృద్ధులకు సేవ చేసి క్రెడిట్స్ పోగేసుకొని అవసరమైనప్పుడు తిరిగి ఉపయోగించుకునే టైమ్ బ్యాంక్ విధానాన్ని జిల్లాలో అమలుచేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. సీనియర్ సిటిజన్స్ అనుభవజ్ఞులైన యువతీయువకులని.. న్యూక్లియర్ కుటుంబాల నేపథ్యంలో చిన్నారులు, విద్యార్థులకు సీనియర్ సిటిజన్స్‌తో ఇంటరాక్షన్ సెషన్స్ నిర్వహించే విషయమై ఆలోచిస్తున్నామని, వయోవృద్ధులు చెప్పే చిన్న పాఠమే జీవితానికి ఓ గొప్ప పాఠమన్నారు. వృద్ధాశ్రమాలకు అవసరమైన సహాయసహకారాలు అందించేందుకు చొరవచూపనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి వయోవృద్ధులు తోడ్పాటునందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులు పొందేందుకు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్ తరహాలో వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నెలలో ఒకరోజు ప్రత్యేకంగా అర్జీలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సరళ యోగాసనాల ఆచరణ ద్వారా ఆరోగ్యవంతంగా ఉండొచ్చని ఆయన సూచించారు. సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వృద్ధులకు భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం రూ. 4 వేల వృద్ధాప్య పెన్షన్ అందిస్తోందని, జిల్లాలోనూ సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ లక్ష్మీశ నిబద్ధతతో కృషిచేస్తున్నారని అన్నారు. నేరగాళ్లకు, మోసగాళ్లకు మొదటి టార్గెట్ వృద్ధులేనని.. ఈ నేపథ్యంలో సైబర్ మోసాలు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలోనే సమస్యల పరిష్కారమైతే ట్రైబ్యునళ్లను ఆశ్రయించే పరిస్థితి రాదని, మండలస్థాయిలోనూ ప్రత్యేక కమిటీల ఏర్పాటు అంశాన్ని కూడా పరిశీలించాలని కోరారు. వాసవ్య మహిళా మండలి అధ్యక్షులు డా. బి.కీర్తి మాట్లాడుతూ తరాల మధ్య అనుబంధం పెరగాలని.. మేక్ ఏ డిఫరెన్స్ తరహాలో సీనియర్ సిటిజన్స్‌తో చిన్నారులు, యువతకు అనుభవ పాఠాలు మంచి మార్పునకు తోడ్పడతాయన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు అటెండెంట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఎన్‌టీఆర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేమూరు బాబూరావు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.





# నీట్‌లో ఆకాశ్ విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక పోటీ పరీక్షల శిక్షణ సంస్థ ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్)కు చెందిన తెలుగు రాష్ట్రాల విద్యార్థులు నీట్ యూజీ-2025లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. కె.నిఖిల్ సాయి జాతీయ స్థాయిలో 297వ ర్యాంకు, ఎం.కునాల్ 479వ ర్యాంకు, రిత్విక్ జోషి 557వ ర్యాంకు, తేజేశ్వర్ కృష్ణమూర్తి 620వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. వీరితో పాటు మరికొందరు కూడా ఉత్తమ ర్యాంకులు పొందారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆకాశ్ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ వీఎస్ నరేష్, క్లస్టర్ హెడ్ మహేంద్ర, గుంటూరు బ్రాంచ్ హెడ్ జి.సురేష్ దాస్, అకడమిక్ హెడ్ జేఎన్ఎస్ ఆర్‌సీ మూర్తి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు ఆకాశ్ అనుసరించిన వినూత్న బోధన విధానాల వల్లే తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగారని వారు పేర్కొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నర్రా వాసుకు ఎంపీ శుభాకాంక్షలు



**విజయవాడ జూన్ 15, మేజర్ న్యూస్ :** విజయవాడ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన తెలుగుదేశం పార్టీ గొల్లపూడి గ్రామ అధ్యక్షులు నర్రావాసుకి ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పాలా మాధవ తోపాటు, కమిటీ డైరెక్టర్లకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎంపీ కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అధిష్టానం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పదవికి వన్నె తీసుకురావాలన్నారు. గొల్లపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసిన నర్రావాసు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. నర్రావాసును విజయవాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మాదక ద్రవ్యాల వినియోగంపై పోలీసులకు ప్రత్యేక అవగాహన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రాణం ఉన్న ప్రతి జీవికి ఒత్తిడి సహజమేనని, మనుషులు మాత్రమే ఒత్తిడిని తట్టుకోలేక మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని వ్యక్తిత్వ వికాస నిపుణులు రిటైర్డ్ డీఎస్పీ నామగిరి బాబ్జీ అన్నారు. ఆదివారం స్థానిక ఏఎస్సార్ కల్యాణ మండపంలో అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీసులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ ప్రాణం ఉన్న ప్రతీ జీవము ఒత్తిడితో పోరాడుతుందని, ఆ పోరు సాగించ లేని జీవి ఒత్తిడికి లొంగి పోతుందని అన్నారు. ఒత్తిడిని సమర్థవంతంగా అధిగమించ లేని సందర్భంలోనే మనిషి మత్తు పదార్థాలకు బానిసగా మారతాడని అలాంటి వాటిని సాధ్యమైనంత త్వరగా గుర్తించగలిగితే మార్చడం సాధ్యమవుతుందని తెలిపారు. నేడు యువత ఎక్కువగా మత్తు కు బానిసలుగా మారుతున్నారని తల్లిదండ్రులు ఈ విషయంలో తగిన శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులపై ప్రతీ ఒక్కరు దృష్టి సారించాలని అప్పుడే కుటుంబాలను మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేయకుండా చూడవచ్చున్నారు.. మత్తుకు బానిసలు అయిన వారిని గుర్తించడం ఎలా, వారిని మత్తుకు దూరం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి వంటి అంశాలలో పోలీసుల కు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సీఐ యువకుమార్, ఎస్సై శ్రీనివాస్, సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలు బేకాతర్

### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు




**పెనుగంచిప్రోలు, జూన్ 15, మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న వైన్ షాపులో మందుబాబులు కూర్చుని తాగటం కోసం వైన్ షాపుల వద్ద ఎలాంటి సిట్టింగ్ అనుమతి లేదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ ఆయా వైన్ షాపుల యాజమానులు ప్రభుత్వ ఆదేశాలను బేకాతర్ చేసి సిటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. దీనికి ఆయా మండల పరిధిలోని ఎక్సైజ్ శాఖ అధికారుల కన్పన్నంలోనే నడుస్తుందని వారికి నెలసరి మామూలు అందుతున్నాయని బహిర్గతంగా అనుకుంటున్న ప్రజలు మందుబాబులు. దీనిపై నిఘా ఎక్కడ అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న మహిళ లోకం ఇళ్ళ మధ్యనే ఉంటున్నటువంటి ఈ వైన్ షాపుల వలన మందుబాబులు ఆగడాలుతట్టుకోలేకపోతున్నామని పలువురు మహిళలు ఆరోపిస్తున్నారు. అయినా ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఆయా వైన్ షాపుల వద్ద కూర్చుని తాగడానికి పర్మిషన్ లేదు కానీ వీరు ఎందుకు అనుమతి ఇస్తున్నారు అని ప్రశ్నిస్తున్న ప్రజలు దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాలు బేకాతర చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 16 వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## సహాయ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జూలై 13 ఆదివారం హిందూ కాలేజీ ఎదురుగా స్థలంలో 50 వేల మొక్కల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. బందరు మొత్తాన్ని బృందావనం చేసే బృహత్తర కార్యక్రమంలో అందరూ పాలుపంచుకుందాంఅని జొన్నలగడ్డ కాంత్ అన్నారు. మచిలీపట్నం వ్యాప్తంగా 50 వేల మొక్కలు అందిచే కార్యక్రమం జూలై 13 నా జరుగుతుంది. బందరు ప్రజలకు ఏ మొక్క అవసరమో తెలుసుకుని ఆ మొక్కను ఇచ్చే కార్యక్రమంలో అందరూ భాగ స్వాములు కావాలని, సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా పిలుపునిచ్చారు. ఈ నెల జూన్ 14,15,16 తారీఖుల్లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వెనక ఉన్న సహాయ సేవా క్యాంటీన్‌లో 17,18 తారీఖుల్లో లక్ష్మి టాకీస్ సెంటర్ లో, డీ మార్ట్ రోడ్ లో సాయి కృష్ణ హోటల్ పక్కన స్థలంలో మీకు ఏ మొక్క కావాలో వాటికి సంబంధించిన స్లిప్ లను అందించడం జరుగుతుంది. కావున ప్రజలందరూ మీకు కావలసిన మొక్క స్లిప్ ను తీసుకోవాలని కోరుతున్నాము.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు అన్నదాన విరాళములు



**పెనుగంచిప్రోలు, జూన్ 15, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అబ్బినేని గుంట పాలెం గ్రామ వాస్తవ్యులు మదమంచి వేణుబాబు శ్రీవల్లి దంపతులు శ్రీ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు విరాళముగా 10,116 రూపాయలు ఆలయ ధర్మకర్తలు బెజవాడ శ్రీనివాసరావు, పాలాది వెంకటరమణ ఆలయ సూపర్డెంట్ లక్ష్మణ్ ల సమక్షంలో విరాళం గా ఇచ్చినారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం రాజులపాలెం గ్రామ వాస్తవ్యులు రాయన్న సాయిబాబా దేవస్థానంగో సంరక్షణకు 5,300 రూపాయలు తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ నగరం భరత్ నగర్ కు చెందిన తన్నీరు నరసింహ వరమ్మ దంపతులు నిత్య అన్నదాన పథకమునకు 5,051 రూపాయలు విరాళంగా ఇచ్చినారు. ఆలయ అర్చకులు, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశామని ఆలయ ఈవో బి హెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# యోగాంధ్రలో పేర్ల నమోదు ప్రక్రియ నిర్ణీత లక్ష్యాన్ని అధిగమించడం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో పేర్ల నమోదు ప్రక్రియ నిర్ణీత లక్ష్యాన్ని అధిగమించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. జిల్లాలో 7,19,464 మందిని యోగాంధ్ర కార్యక్రమంలో చేర్చాలని లక్ష్యం కాగా ఇప్పటివరకు 7,24,047 మందిని చేర్చారని, నిర్ణీత లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేసిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బందికి అభినందిస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో ఈనెల 19వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగే ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని, ఈనెల 21 వ తేదీన జరగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలందరినీ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో అన్ని గ్రామాలలో ఇప్పటివరకు 4,826 యోగా శిక్షణ వేదికలను సిద్ధం చేశామని అందులో 3104 వేదికలను ఇప్పటివరకు జియో ఫెన్సింగ్ చేశామని మిగిలిన వాటిని కూడా సత్వరమే జియో ఫెన్సింగ్ పూర్తి చేస్తామన్నారు. ఈనెల 16 వ తేదీ సోమవారం నుండి 18 వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో మూడో దశ యోగా శిక్షణ తరగతులు యోగా ట్రైనర్ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్కో సచివాలయానికి 9 మంది యోగ ట్రైనర్లు అందుబాటులో ఉంటారన్నారు. పేర్లు నమోదు చేసుకున్న పౌరులందరూ తప్పనిసరిగా ఈ యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొని శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## పైపు లైన్ లీకేజ్‌తో వృద్ధాగా పోతున్న మున్సిపాలిటీ తాగునీరు

**చోద్యం చూస్తున్న అధికారులు**

**తీరు మారని పేట మున్సిపాలిటీ**



**జగ్గయ్యపేట, జూన్ 15,మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాలల్లో ప్రధాన మున్సిపాలిటీ తాగునీరు పైపు లైన్లు లీకేజీ లు అవుతునే ఉన్నాయి. పట్టణం నుండి ముక్త్యాల రోడ్డు రైల్వే బ్రిడ్జి వద్ద గల స్మశాన వాటిక వద్ద మున్సిపాలిటీ వారు తాగునీరు సమస్యను పరిష్కరించటం కోసం తారు రోడ్డును తవ్వి పనులను పూర్తి చేసిన కూడా తారు రోడ్డుని వేయకపోవడంతో పలు ప్రమాదాలు జరుగుతూ క్షతగాత్రులు అవ్వడానికి మున్సిపాలిటేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోదాడ రోడ్డు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద తాగునీరు లీకేజీ అవ్వడంతో ప్రధాన రోడ్డు మీదకు వాటర్ రావడంతో వాహనాల ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. వాటర్ సప్లయిలో అర్హత లేని వారు పని చేయడం వల్ల ఇట్టువంటి ఘటనలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనితో మున్సిపల్ అధికారులు,సిబ్బంది సకాలంలో పని చేయకపోవడంతో తాగునీరు వృద్ధాగా రోడ్డు పాలౌతున్నాయని పలువురు మున్సిపాలిటీ తీరును ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి తాగునీరు సమస్యలను తక్షణం స్పందించి పరిష్కరించకపోతే, తాగునీరు వృద్ధా అవుతుందని పలువురు విమర్శిస్తున్నారు.

## తల్లికి వందనం నిధులపై వైసీపీ నాయకుల అసత్య ఆరోపణలు

**లోకేష్‌కు క్షమాపణ చెప్పాలంటూ వేదవ్యాస్ డిమాండ్**



**పెడన, మేజర్ న్యూస్ :** తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తున్న అంశంలో వైసిపి నాయకులు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పై అవాకులు చవాకులు చవాకులు పేలడం పట్ల టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంచనాల కమిటీ మాజీ చైర్మన్ బూరగడ్డ వేదవ్యాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం నాడు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ పథకం ద్వారా తల్లులకు అందుతున్న సొమ్ము నుంచి రెండు వేల రూపాయలను ప్రభుత్వం మినహాయించి పాఠశాలల నిర్వహణ కోసం ఖర్చు చేయాలని చూస్తుండగా వైసీపీ నాయకులు ఆ ఆ సొమ్ము లోకేష్ ఖాతాలోకి మళ్ళిస్తున్నారని ఆరోపించటం సిగ్గుచేటు అన్నారు. గతంలో వైసిపి హయాంలో కూడా ఆ ప్రభుత్వం ఇదే విధానాన్ని అమలు చేసిన విషయాన్ని వ్యాస్ గుర్తు చేశారు. ఇలా మినహాయించిన సొమ్ము కలెక్టర్ ఖాతాలోకి వెళుతున్న విషయాన్ని వ్యాస్ వివరించారు. ఆ నిధులతో ఆయా పాఠశాలల్లో కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. 11 సీట్లకు పరిమితం చేసినప్పటికీ వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. లోకేష్ పై అసత్య ఆరోపణలు చేసిన వైసీపీ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పి తమ తప్పును సరిదిద్దుకోవాలని బూరగడ్డ సలహా ఇచ్చారు.



# భార్య చేతిలో భర్త హతం

**అనారోగ్యంతో, మతిస్థిమితం సరిగా ఉండని భర్త**

**నెపం మామ, మరిదిపై నెట్టే ప్రయత్నం..!!**

చల్లపల్లి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో, మతిస్థిమితం సరిగాలేని భర్త భార్య చేతిలో మృతిచెందిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఘంటసాల మండలం దేవరకోట గ్రామానికి చెందిన బోలెం శ్రీనివాసరావు (45)కు సుమారు ఇరవై ఏళ్ల క్రితం చిట్టూర్పు గ్రామానికి చెందిన మంగమ్మతో వివాహమైంది. వారికి కుమారుడు కార్తీక్ ఉన్నాడు. వివాహమై కొన్నాళ్లు కాపురం చేసిన మంగమ్మ గర్భవతిగా ఉన్న సమయంలోనే భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయింది. ఆ సమయంలో భర్తను గోడకేసి కొట్టిందని నాటి నుంచీ శ్రీనివాసరావుకు మతిస్థిమితం సరిగాలేక అనారోగ్యంకు గురైనట్లు చెబుతున్నారు. రొయ్యల కంపెనీలో కూలీపనికి వెళ్లే సదరు మహిళ కొన్నేళ్లుగా చల్లపల్లి నారాయణరావు నగర్ లోని గురుకుల పాఠశాల సమీపంలో నివసిస్తోంది. భర్తకు వచ్చే ఫించన్ పొందాలన్న ఆశతోనో, మరే కారణం చేతనోగానీ కొడుకు తండ్రి కావాలంటున్నాడని ఐదు నెలల క్రితం పెద్దమనుషుల సమక్షంలో భర్తను బాగా చూసుకుంటాననీ, కలిసి ఉంటానని చెప్పి దేవరకోటలో సుమారు నెలరోజులు ఉండి ఆ తర్వాత భర్తను చల్లపల్లి తీసుకువచ్చేసింది. అప్పటి నుంచీ చల్లపల్లిలోనే ఉంటుండగా, జూన్ నెల పెన్షన్ కోసం భర్తను తీసుకుని దేవరకోట వెళ్లివచ్చింది. భర్తను తరచుగా కొడుతున్న మంగమ్మ శనివారం భర్తను కర్రతో కొట్టడంతో తగలరానిచోట తగిలి శ్రీనివాసరావు మృతిచెందాడు. సమాచారం అందుకున్న చల్లపల్లి పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ఆదివారం ఉదయం మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి శవపరీక్షకు తరలించారు. శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని తండ్రికి అప్పగించారు. మృతుని తండ్రి బోలెం గురునాధప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భార్య మంగమ్మపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చల్లపల్లి ఎస్ఐఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేయగా, సీఐ కె.ఈశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

**మామ, మరిదిపై నెపం నెట్టే ప్రయత్నం...!!**

భర్తను తరచుగా కొడుతున్నట్లు మంగమ్మపై ఆరోపణలున్నాయి. శనివారం మామ, మరిది చల్లపల్లి వచ్చి తన భర్తను కొట్టివెళ్లారంటూ పోలీసుస్టేషన్కు వెళ్లింది. ఆసుపత్రికి సైతం తీసుకువెళ్లి చికిత్స చేయించి ఇంటికి తీసుకువెళ్లింది. సాయంత్రం భర్త మరణించగా, విషయాన్ని పోలీసులకు తెలియచేసి నెపం మామమరిదిపై నెట్టేందుకు ప్రయత్నించింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. భార్య, కుమారుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, మంగమ్మ కర్రతో కొట్టడంతో తగలరాని చోట తగిలి మృతిచెందినట్లు నిర్ధారించుకున్నారు.

# శ్రీకొండలమ్మకు మొక్కుబడులు, పాలపొంగళ్ళు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూన్ 15 :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ రోజు ఆదివారం సందర్భముగా అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారిని సుమారు 25,000 మంది పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు.

శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఉచితముగా మజ్జిగ, ప్రసాదము, త్రాగు నీరు, ఏర్పాటు చేసినారు. దేవస్థానము పరిసర ప్రాంతములలో శానిటేషన్, భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు యస్ఐ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సరళ యోగా.. సంపూర్ణ ఆరోగ్యానికి సరైన మార్గం



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 15, మేజర్ న్యూస్ :** సరళ యోగాసనాల అభ్యసన ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని, ప్రతి ఆసనంతోనూ ప్రత్యేక ప్రయోజనాలున్నాయని, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా విజయవాడ బీఆర్‌టీఎస్‌యోగా స్ట్రీట్‌లో ఆదివారం జరిగిన యోగా అభ్యసన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని.. ఐసీడీఎస్, మత్స్య శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశ వారసత్వ సంపదతో అందరికీ ఆరోగ్యం ఆశయంతో ఇంత మంచి కార్యక్రమానికి మార్గనిర్దేశం చేసిన గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. 45 నిమిషాల సరళ యోగాసనాలతో బీపీ, మధుమేహం, ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యం వంటి సమస్యలకు చెక్ పెట్టొచ్చన్నారు. రోజులో కొంత సమయాన్ని తప్పనిసరిగా యోగాకు కేటాయించాలని.. యోగాంధ్ర అభ్యసన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో జూన్ 21 నాటికి కనీసం పది లక్షల మందికి యోగాసనాలు నేర్పించే ఉద్దేశంతో అయిదువేల మంది శిక్షకులతో ప్రతిరోజూ గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో యోగాచరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అంగన్వాడీ కేంద్రాల్లోనూ యోగా ప్రోటోకాల్ సరళ యోగాసనాల అభ్యసన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. మహిళలకు, చిన్నారులకు యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఈ కార్యక్రమంలో



ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, మత్స్యశాఖ డీడీ చక్రాణి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. ఎన్‌టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ డా. జె.సుమన్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామతల్లేహి, ఐసీడీఎస్, మత్స్యశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్‌లు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఆదివారం ఎన్.టి. ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా %ం% ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.





# అమ్మఒడి పేరుతో రూ.26 వేల కోట్లు ఎగనామం

**కూటమి ప్రభుత్వం నిజాయితీగా, ఇచ్చిన హామీ ప్రకారం, ప్రతి బిడ్డకు తల్లికి వందనం**

**నారా లోకేష్ సవాలును ఎదుర్కొనే ధైర్యం వైసీపీలో ఎవరికీ లేదు**

**ఆరోపణలను నిరూపించలేక పారిపోయారు**

**ఇప్పుడు వారు చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాలి**

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అమ్మఒడి పథకం కింద జగన్ చేసిన మోసం, కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద అదనంగా ఇస్తున్న నిధుల్ని గణాంకాలతో సహా ప్రజలముందుంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గత కొన్ని రోజులుగా తల్లికి వందనం పథకం అమలుపై అనేక రకాలుగా బురదజల్లుతున్నారు. ప్రజల్ని మభ్యపెడుతున్నారు. ఎన్డీయే కూటమి పక్షాన చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధితో, నిజాయితీగా ఎంత మంది బిడ్డలుంటే అంతమందికి రూ. 15 వేలు చొప్పున తల్లికి వందనం పేరుతో తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తల్లికి వందనం అమలుకు జూన్ 12 వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌లు శ్రీకారం చుట్టారు. రూ.10,090 కోట్లకు పైగా నిధులు విడుదల చేశారు. 67,27,164 మంది బిడ్డలకు తల్లికి వందనం పథకం అమలయ్యేలా చర్యలు తీసుకున్నారు. అయినా వైసీపీ నాయకులు నిస్సిగ్గుగా దానిపై బురద జల్లుతున్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం కొంత నిధులు జమచేస్తుంటే ఆ డబ్బులు నారా లోకేష్ అకౌంట్లోకి వెళ్లాయని అకారణంగా బురదజల్లే కార్యక్రమం చేపట్టారు. ఆధారాలతో రుజువు చేయండి, రుజువు చేయలేకపోతే బహిరంగ క్షమాపణ కోరాలని, కోరకపోతే చట్టపరమైన చర్యలుంటాయని నారా లోకేష్ సవాల్ విసిరారు. ఇప్పటి వరకు ఎవరూ సవాల్ ను స్వీకరించలేదు. దీంతో వారికి దమ్ము, ధైర్యం లేదని రుజువైంది. ఇచ్చిన సమయం ముగిసింది. ఆరోపణలు చేసినప్పుడు ఆధారాలు ఉండాలి. లోకేష్ విసిరిన సవాల్‌ని స్వీకరించకుండా బులుగు ముఠా దాక్కున్నారు? జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్, బెంగళూరు ప్యాలెస్, ఇడుపులపాయి ప్యాలెస్ లలో ఎక్కడ దాక్కున్నారో తెలియదు. చేతిలో అవినీతి పత్రిక, బురద ఛానల్ ఉన్నాయి కదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. జరుగుతున్న మంచిపనికి సహకరించకపోగా బురద జల్లుతున్నారు. తీసుకోబోయే చట్టపరమైన చర్యలకు జగన్ సిద్ధంగా ఉండాలి. జగన్ గతంలో రాష్ట్రంలోని తల్లులందరిని మోసం చేశాడు. ఎన్డీయే ప్రభుత్వం చంద్రబాబు సారథ్యంలో ప్రతి బిడ్డకు న్యాయం చేస్తోంది. కూటమి నాయకులు వైసీపీ నాయకుల్లాగ నిరాధార ఆరోపణలు చేయరు. గతంలో జగన్, భారతి రెడ్డిలు 2019లో ఇంటింటికి వెళ్లి ఒక బిడ్డను బడికి పంపితే 15 వేలు, ఇద్దరు బిడ్డలను బడికి పంపితే 30 వేలు, ముగ్గురు బిడ్డలను బడికి పంపితే 45 వేలు ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత వారిని దగా చేశారు. అర్హులైన 67, 27,164 మంది విద్యార్థులకు సంవత్సరానికి 15 వేలు చొప్పున ప్రతి సంవత్సరం 10 వేల కోట్లు, 5 సంవత్సరాలకుగాను 50 వే ల కోట్లు జగన్ రెడ్డి తల్లుల ఖాతాల్లో వేయాల్సి ఉండగా వేసింది 2020వ సంవత్సరంలో 6349 కోట్లు, 2021వ సంవత్సరంలో రూ. 6228 కోట్లు, 2022లో 5715 కోట్లు, 2023లో 5540 కోట్లు, 2024 జనవరిలో కేవలం 45 కోట్లు జమ చేశారు. మొత్తంగా జగన్ రెడ్డి ఇచ్చింది కేవలం 23,877 కోట్లు. 2019 ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం 5 సంవత్సరాలకు 50 వేల కోట్లు ఇవ్వాల్సివుండగా 23,877 కోట్లు మాత్రమే ఇచ్చారు. అంటే సుమారు 26 వేల కోట్ల రూపాయలు రాష్ట్రంలోని తల్లులకు ఎగనామం పెట్టి ఈ రోజు ఏ ముఖం పెట్టుకొని తల్లికి వందనం గురించి మాట్లాడుతున్నారు?. ఇచ్చిన దాంట్లో కూడా ప్రతిసంవత్సరం తగ్గించుకుంటూ పోయారు. జగన్ కోతల మాస్టర్. ఇస్తానన్నది ఇవ్వకుండా పథకం అమలు చేసినప్పటి నుంచి తగ్గించుకుంటూ వచ్చాడు. మొత్తం ఇచ్చింది 23,877 కోట్లు మాత్రమే ఇచ్చారు. టాయిలెట్స్ మెయింటెనెన్స్ పేరుతో కోతలు పెట్టారు. ప్రతి సంవత్సరం కొన్ని వందల కోట్లు కోత పెట్టారు.

రాష్ట్రంలోని పాఠశాలలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదు. 2021లో జగన్ రెడ్డి రెండో విడత అమ్మఒడి కి 6,673 కోట్లకు జీవో విడుదల చేసి మళ్లీ 445 కోట్లు కోత పెట్టి 6228 మాత్రమే కోట్లు మాత్రమే ఖాతాల్లో వేశారు. తిరిగి మూడో విడత కూడా 6,593 కోట్లకి జీవో ఇచ్చి ఇందులో 880 కోట్లు కటింగ్ పెట్టి 5,715 కోట్లు ఖాతాల్లో జమ చేశారు. నాల్గవ విడత రూ. 6,393 కోట్ల రూపాయలకు అమ్మఒడి జీవో ఇచ్చి853 కోట్లు కట్టింగ్ పెట్టి 5,540 కోట్లు ఇచ్చాడు. ఈ విధంగా మొత్తం అమ్మఒడి పథకంలో కోతలన్నీ కలిపి 2,178 కోట్ల రూపాయలు కోత పెట్టాడు. నిజాయితీగా, పారదర్శకంగా ఈ డబ్బును పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, టాయిలెట్ల మెయింటెనెన్స్ కు ఖర్చు చేసి ఉంటే ఏ ఇబ్బందేమీ కలిగేదికాదు. కానీ ఈ విధంగా కాకుండా పూర్తిగా పక్కదారి పట్టించి జగన్ రెడ్డి మాయం చేశాడు. లబ్ధిదారుల సంఖ్యను కూడా భారీగా తగ్గించుకుంటూ వచ్చాడు. అమ్మఒడి కింద 2020 మొదటి విడత కింద 42. 8 లక్షల మంది విద్యార్థులకు ఇచ్చి 2021 రెండవ విడతకి విద్యార్థుల సంఖ్యను 44.4 లక్షలకు పెంచినట్లే పెంచి తిరిగి 2022 మూడవ విడతకు 43.96 లక్షలకు కుదించాడు. అంటే రెండవ విడత కంటే మూడవ విడతకు వచ్చేసరికి 52వేల 500 మంది విద్యార్థుల సంఖ్యను తగ్గించాడు. అదేవిధంగా జులై 2023 నాలగవ విడత, చివరి విడత అమ్మఒడికి వచ్చసరికి విద్యార్థుల సంఖ్యలో ఇంకా కోత పెట్టి 42.6 లక్షలకు పరిమితం చేశాడు. అంటే 3 వ విడత విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే 4 వ విడత అమ్మఒడికి వచ్చేసరికి లక్షా 34 వేల మంది విద్యార్థులకు కోత పెట్టాడు. కానీ నేడు చంద్రన్న ప్రభుత్వం నారా లోకేష్ సారథ్యంలో 2025 జూన్ 12న 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేసింది. అంటే జగన్ రెడ్డి 2023లో చివరగా ఇచ్చిన అమ్మఒడి విద్యార్థుల సంఖ్య కంటే 24.67 లక్షల మంది విద్యార్థులకు అదనంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నాం. ఇంతమంది విద్యార్థులను గతంలో జగన్ మోసం చేస్తే నేడు మేము వారికి న్యాయం చేస్తున్నాం. జగన్ చివరి విడత అంటే 2023 జులైలో అమ్మఒడి పథకానికి 6,393 కోట్లకు జీవో ఇచ్చి 853 కోట్లు మెయింటెనెన్స్ కు తీసుకొని (ఆ డబ్బులు ఎటు పోయాయో తెలియదు) కేవలం రూ.5,540 కోట్లు తల్లుల ఖాతాల్లో వేశాడు. కానీ మన చంద్రన్న ప్రభుత్వం మొన్న జూన్ 12న తల్లికి వందనం పథకానికి రూ.10,090 కోట్లు విడుదల చేసి దానిలో స్కూల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కి 1345 కోట్లు జిల్లా కలెక్టర్ల అకౌంట్ లలో వేయడం జరిగింది. 8745 కోట్లు నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది అంటే గతంలో జగన్ రెడ్డి ఇచ్చినదానికంటే ఒకే సారి 58 శాతం పెంచి 3,205 కోట్లు అదనంగా, 8,745 కోట్ల రూపాయలు నేడు తల్లుల ఖాతాల్లో జమచేసి 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూర్చడం జరిగింది. జగన్ లాగ ప్రతి యేడాది కటింగ్ లు పెట్టలేదు. కోతలు పెట్టటం, మోసం చేయడం మాకు చేతకాదు. దీనికి పేటియం బ్యాచ్ సమాధానం చెప్పాలి. ఒక్కరే సంతానం కలిగిన 18.55 లక్షల మంది తల్లులు, ఇద్దరు పిల్లలు కలిగిన 14.55 లక్షల మంది తల్లులకు,, ముగ్గురు పిల్లలున్న 2.10 లక్షల మంది తల్లులకు, నలుగురు పిల్లలు కలిగిన 20 వేల మంది తల్లులుకు నేడు లబ్ది చేకూర్చి వారి చిరునవ్వుకు కారకులయ్యాము. గతంలో ఈ తల్లులు తమ పిల్లల్లో ఏ బిడ్డకు నేను చదివించుకోవాలని సతమతమయ్యే పరిస్థితి కాని నేడు చంద్రన్న ప్రభుత్వం 67 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూర్చి తల్లులకు తల్లికి వందనం పథకం ద్వారా నిజమైన సంతోషాన్ని కలిగిస్తుంటే జగన్ రెడ్డికి కడుపు మంట. ప్రజలు సంతోషంగా ఉంటే జగన్ కు పట్టదు. అందుకే జగన్ ను సైకో జగన్ అంటారు. నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషించి ఉంటే నేడు ప్రభుత్వాన్ని ప్రశంసించివుండేవాడివి. మీరింకా మెరుగ్గా చేస్తున్నారని మెచ్చుకునేవాడివి. ఇంకా బాగా చేయండని ప్రోత్సహించేవాడివి. హుందాతనం జగన్ డీఎన్ ఏలోనే లేదు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలు గ్రహించాలని పట్టాభిరామ్ తెలిపారు.

# ఘనంగా నిజాం బాబా వారి జన్మదిన వేడుకలు





**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న పీర్ ముర్షిద్ హజ్రత్ సూఫీ ఖ్వాజా మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాద్రి బాబా వారి ఆధ్యాత్మిక ఆశీర్వాదాలు జంపనీలోని సజ్జాద అల్ ఖాదరియా అత మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామీ షాతాజ్ ఖాదరి (నిజాం బాబా) ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్లో బాబా వారి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి పేదవాడి గుండెల్లో జ్యోతి లాగా వెలుగుతూ ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదని ఎవరికి ఏ సహాయం కావాలన్నా నేనున్నాను అని ధైర్యం చెప్పే నిజాం బాబా వారు కులమతా భావన లేకుండా ప్రతి ఒక్కరికి సమానంగా అన్న ప్రసాదాలను పెడుతున్న మానవ మూర్తి అని భక్తులు కొనియాడారు. తల్లిదండ్రులు పట్టించుకోని ఈ సమాజంలో మీకు నేనున్నాను అని వారికి వైద్య సహాయం, కళ్ళజోళ్ళ పంపిణీ, అవసరమైన వారికి ఆపరేషన్లు చేయిస్తున్న సహృదయుడు నిరాడంబరుడు అయినటువంటి నిరుపేదలకు ఆపన్న హస్తం అందించే నిజాం బాబా జంపని గ్రామంలో జన్మించినందుకు జంపని గ్రామ ప్రజలకు ఒక ఆణిముత్యం నిరుపేదలకు ఎందరికో కడుపునిండా అన్నం పెడుతూ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ప్రశంసించారు. నిజాం బాబా ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మీ కుటుంబాన్ని భగవంతుడు చల్లగా చూడాలని ప్రార్థించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదానం, సూఫీ లంగర్ షరీఫ్ నిర్వహించారు. బాబా వారికి పూలమాలలతో శాలువలతో సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ భగవంతుడు మీకు చల్లగా చూడాలని నిజాం బాబా ఆశీర్వదించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999